## ప్రాణభయం ఉంది.. రక్షణ కల్పించండి

**రాయపురలోని బంధువుల ఇంట్లో తలదాచుకున్న ప్రేమ జంట ఆవేదన**


ప్రేమ వివాహం చేసుకున్న ఆదారాలు చూపిస్తున్న నవ జంట

హనుమకొండ సిటీ, అక్టోబర్ 8 : చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్నాం.. ఒకరికొకరం ఇష్టపడి చిల్పూ ర్ వేంకటేశ్వరస్వామి సాక్షిగా వివాహం చేసుకుంటే తల్లితండ్రులు మమ్ములిని వెంటాడి భయబ్రాంతులకు గురిచేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని ఓ ప్రేమజంట తమ ఆవేదనను వెలిబుచ్చింది. వివరాల్లో వెళ్తే.. బాధిత జంట కథనం ప్రకారం.. ఐనవోలు మండలం కొండపర్తికి చెందిన గుగ్గిళ్ల శివకుమార్, కాజీపేట మండలం భట్టుపల్లికి చెందిన జక్కుల హారిక ఈ నెల 4న చిల్పూర్ వేంటకశ్వర స్వామి సన్నిధిలో ప్రేమవివాహం చేసుకున్నారు. అనంతరం రక్షణ కల్పించాలంటూ ఐనవోలు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. పోలీసులు ఇరువురి తల్లితండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరుసటి రోజు కొండపర్తిలోని శివకుమార్ ఇంటికి హారిక తల్లితండ్రులు మరో కొంతమంది వచ్చి దాడికి ప్రయత్నించగా, తప్పించుకొని వచ్చి రోజు కొక చోట తలదాచుకుంటున్నామని, ప్రస్తుతం హనుమకొండలోని రాయపురలో బంధువుల ఇంట్లో తలదాచుకున్నామని కులాంతర వివాహం చేసుకున్న మాకు పోలీసులు రక్షణ కల్పించాలని ప్రేమ జంట వేడుకుంటుంది.

### మహాసభకు తరలిన ముదిరాజ్‌లు

దామెర, అక్టోబర్ 8 : మండలంలోని ముదిరాజ్‌లు సికింద్రాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్ మహాసభకు ఆదివారం వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల ముదిరాజ్ సంఘం నాయకులు, మాజీ డైరెక్టర్ ఆలేటి లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు చట్టసభకు వెళ్లేందుకు సముచితమైన స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్‌లందరూ ఐక్యంగా ఉండి రాజకీయాలకతీంగా హక్కులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి జనార్దన్, పిట్టల మొగిలి, సొనబోయిన రాజు, పల్లెబోయిన మహేందర్, ఆలేటి నారాయణ, పిట్టల అరవింద్, రవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**PLOT FOR SALE**



★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పు

- సీఎం కేసీఆర్ పాలనలో నిరంతర విద్యుత్
- పట్టణాలకు దీటుగా పల్లెల్లోనూ వెలుగులు
- కాంగ్రెస్, బీజేపీలు రైతులకు ఏం చేశాయ్..
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


తొర్రూరు(జే)లో ర్యాలీగా వస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 8: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి నీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని తొర్రూరు(జే)లో రూ.1.25 కోట్లతో మంజూరైన 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎస్ఈ తంగేళ్లపల్లి వేణుమాధవ్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, బీఆర్ఎస్ శ్రేణులు మంత్రి ఎర్రబెల్లికి డప్పు చప్పుళ్లు, కోలాటాలతో స్వాగతం పలికారు. ఆనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 14 ఏళ్ల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో విద్యుత్ రంగం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ తీగలపై బట్టలు అరేయడం తప్ప ఏముండదని నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించాడని గుర్తు చేశారు. రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందని ఎద్దేవా చేశారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పాలనలో విద్యుత్ రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏం చేశాయని ఆయన ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా గేట్ ముందు విద్యుత్, సాగు నీటి కోసం ఆందోళనలు చేశామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కనీసం 5 కరెంట్ ఇవ్వలేని దుస్థితి ఉండేదన్నారు. తాను సైతం ఎమ్మెల్యేగా ఉండి ధర్నాలు చేశానని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. నిరంతర కృషితోనే విద్యుత్ ఉత్పాదనలో నేడు రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నామన్నారు. సాగునీటి కష్టాలు లేకుండా చేశామన్నారు. రైతు సమస్యలపై మాట్లాడానికి కాంగ్రెస్ బీజేపీ నాయకులకు సిగ్గు ఉండాలన్నారు. ప్రస్తుతం ఆంధ్రాలో కేవలం 5 గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టారని చెప్పారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదన్నారు. పల్లెల్లో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెల్లో కరెంటు ఉంటుందన్నారు. సమైక్య పాలనలో గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదన్నారు. అమెరికా తరహాలో పల్లెల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయన్నారు.


**దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు అమలు**

దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతు బీమా పథకాలు అమ లు చేస్తున్న మహానేత సీఎం కేసీఆర్ అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. ఎన్నికల మ్యేనిఫెస్టోలో లేని ఎన్నో హామీలను ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన మనసున్న మారాజు అని కొనియాడారు. పాలకుర్తి నియోజక వర్గంలో నియోజక వర్గంలో రైతాంగానికి అవసరమైన సబ్‌స్టేషన్లను మంజూ రు చేశామన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధిని గ్రామాల్లో ప్రజలకు వివరించాలని, అభివృద్ధి ఓర్వలేని ప్రతిపక్షాలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. పల్లెప్రగతిలో విద్యుత్ సమస్యలు లేకుండా చేశామన్నారు. విద్యుత్ ఉత్పాదనలో ఉద్యోగుల కృషి అభినందనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆనంతరం ఎస్ఈ టీ వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పాదనలో తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉందన్నారు. పట్టణాల మాదిరిగా పల్లెల్లో కరెంట్ ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలబడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుహాసిని, డీఈ హూస్సేన్‌నాయక్, ఎంపీ పీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యు డు ఎండీ మదార్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎంపీటీసీ మడిపెల్లి కౌసల్య, పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఉప సర్పంచ్ పసులాది సోమ నర్సయ్య,ఏడీఈ సత్యనారాయణ, ఏఈ ఏ రణధీర్ రావు, ఏసీపీ రఘుచందర్, సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పసులాది యాకస్వామి, పులి ఏలేంద్ర, పసులాది శంకర్, గోటుకుల సోమనాథం పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

మండలంలోని దర్దేపల్లి, అయ్యంగారిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజక వర్గంలో తాను చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. తనను నమ్ముకుని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. దర్దేపల్లిలో కాంగ్రెస్ నుంచి మామిండ్ల బాలయ్య, శ్రీహరి, రేగుల కృష్ణ, అయ్యంగారిపల్లిలో ముస్కు ఎల్లయ్య, దామెర ఉప్పలయ్య, ముస్కుసత్తయ్యతో పాటు 30 మంది కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముస్కు రజిత కర్ణాకర్, నల్ల రమేశ్, ఘనపురం సురేశ్, మేరుగు పెద్దాపురం, మోకాటి యాదగిరి, మామిండ్ల వెంకన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ


నివాళులర్పిస్తున్న మంత్రి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 8: మండలంలోని రాయపర్తి, తిర్మలాయపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు జినుగు బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఆయన బుచ్చిరెడ్డి నివాసానికి వెళ్లి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదె విధంగా మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన రమేశ్ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ్మానాయక్, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, మండల ఆర్బీఎస్ కో ఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల నాయకులు పూస మధు, గారె నర్సయ్య, గజవెల్లి అనంత ప్రసాద్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, కే దయాకర్‌రావు, వనజారాణి, తాళ్లపల్లి సం తోష్ గౌడ్, చందు సతీష్ యాదవ్, యుగేందర్‌రెడ్డి, గజవెల్లి రామశేఖర్, రాజు, ఉపేందర్, చెవ్వు రాజు, ఉండాడి సతీష్ కుమార్, ముద్రబోయిన ప్రశాంత్‌కుమార్, శ్రీకాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.

## బల్లార్ష సెక్షన్‌ల్లో రేపటి నుంచి రైళ్లు యథాతథం..

కాజీపేట, అక్టోబర్ 8 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్-బల్లార్ష రైల్వే సెక్షన్‌ల్లో కొన్ని నెలలుగా రద్దు చేసిన, కుందించిన పలు ప్యాసింజర్ రైళ్లను రైల్వేశాఖ తిరిగి ఈ నెల 10 నుంచి యథావిధిగా నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు ఆదివారం వెల్లడించారు. బల్లార్ష సెక్షన్‌లోని పలు స్టేషన్ల మధ్య జరిగిన మూడో లైన్ లాకింగ్, ఇంటర్ లాకింగ్ పనుల కారణంతో రైల్వే అధికారులు ఈ సెక్షన్‌లో తిరిగే రామగిరి, సింగరేణి ఫ్యాసింజర్ రైళ్లను రద్దు, కుందించి నడిపారు. ప్రస్తుతం మూడోలైన్ పనులు పూర్తి కావడంతో తిరిగి యథావిధిగా నడిపిస్తున్నట్లు చెప్పారు. కాజీపేట రైల్వే జంక్షన్-సిర్‌పూర్ టౌన్ల మధ్య నడిచే రైలు నంబర్ 17003 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును ఈ నెల 10 నుంచి, బల్లార్ష- కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే రైలు నంబర్ 17004 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును 11 నుంచి, భద్రాచలం రోడ్డు- బల్లార్ష మధ్య నడిచే 17033 సింగరేణి ప్యాసింజర్ రైలును ఈ నెల 11 నుంచి, సిరిపూర్ టౌన్- భద్రాచలం రోడ్డుల మధ్య నడిచే 17034 సింగరేణి ప్యాసింజర్‌ను ఈ నెల 10 నుంచి నడుపుతున్నట్లు తెలిపారు. బల్లార్ష సెక్షన్‌లో జరుగుతున్న మూడోలైన్ పనుల కారణంగా గతంలో సింగరేణి ఫ్యాసింజర్ రైలును రైల్వే అధికారులు భద్రాచలం రోడ్డు- వరంగల్ రైల్వే స్టేషన్ల వరకే కుందించి నడిపారు. ఈ నెల 10 నుంచి బల్లార్ష సెక్షన్‌ల్లో రామగిరి, సింగరేణి ఫ్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో యథావిధిగా నడుస్తాయన్నారు. ఈ సెక్షన్‌ల్లో ప్రయాణాలు సాగించే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు తెలిపారు.